
విజేత
Fresh Healthy Living
SINCE 7th MARCH 1999
CELEBRATING 25 YEARS OF VIJETHA
విజయవంతమైన 25వ వార్షికోత్సవం
• 1999 లో స్థాపించబడిన విజేత సూపర్ మార్కెట్స్ నాణ్యతకు, విలువకు, సౌలభ్యానికి చిహ్నంగా ఉంటూ ఎన్నో గృహాలలో అంతర్భావంగా మారింది.
• మా అభివృద్ధికి కారణమైన మా కస్టమర్‌లకు వారు చూపించిన అపార నమ్మకానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు
• రాబోయే విజయ ప్రయాణం లో మీరంతా భాగస్వామ్యులుగా ఉంటారని కోరుకుంటూ...
- మురకొండ జగన్మోహన్ రావు
మేనేజింగ్ డైరెక్టర్ -
విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్
జూబిలీ జాక్ పాట్
CELEBRATING 25 YEARS OF VIJETHA
లక్కీ డ్రా
23rd Feb - 31st Mar 2024
లక్కీ విజేతలు
మొదటి బహుమానం
1 లక్కీ విజేత
1 Tata Nexon
రెండవ బహుమానం
5 లక్కీ విజేతలు
Royal Enfield Classic 350
మూడవ బహుమానం
25 లక్కీ విజేతలు
25 Chetak Urbane EV Scooters
బోనస్ బహుమానం
111 లక్కీ విజేతలు
Panasonic Electric 1KG Rice Cookers
COCONUT BIG
PER PC Vijetha Price ₹26
KIRAN MELON
PER KG Vijetha Price ₹18
BANANA FRUIT
PER KG Vijetha Price ₹35
KHARBUJ (MUSK MELON)
PER KG Vijetha Price ₹39
SWEET POTATO
PER KG Vijetha Price ₹29
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES 400G BOX
MRP ₹ 310/320 Vijetha Offer BUY 1 GET 1 FREE
GRAPES GREEN SEEDLESS PUNET
PER PUNET Vijetha Price ₹35
ORANGE NAGPUR
PER KG Vijetha Price ₹49
GRAPES BLACK SEEDLESS PUNET
PER PUNET Vijetha Price ₹54
ORANGE IMPORTED 4PC PACK
PER PACK Vijetha Price ₹99
APPLE RED DELICIOUS 4PC PACK
PER PACK Vijetha Price ₹139
APPLE ROYAL GALA 4PC PACK
PER PACK Vijetha Price ₹149
OFFERS VALID FROM 7th TO 10th MARCH 2024 ONLY.
*T&C Apply.
SINCE 1999 In Customer Service
విజేత సూపర్‌మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ • విశాఖపట్నం • గుంటూరు • విజయవాడ • కాకినాడ • రాజమహేంద్రవరం
అడ్రస్: HO. 5-4/6, బాలాజి టవర్స్, చందానగర్, హైదరాబాద్ - 500 050

మహిళలకు ప్రధాని మోదీ సముచిత స్థానం

● కేంద్ర మంత్రి దర్శన్ జిర్దోస్ విక్రం



మహిళలను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి దర్శన్ జిర్దోస్ విక్రం, మాజీ ఎంపీ విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్

గచ్చిబౌలి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహిళలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందని కేంద్ర మంత్రి దర్శన్ జిర్దోస్ విక్రం అన్నారు. మహిళలకు సమాన హక్కులు కల్పించిన గొప్పనాయకుడు మోదీ అని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కొండాపూర్ మసీద్‌బండలోని కార్యాలయంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల 'శక్తి వందన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమం చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. పార్లమెంట్ హౌస్‌లో నారీశక్తివందన్ అతిథి నిలయం, మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారని, మంత్రిత్వ శాఖలను ఎక్కువశాతం మహిళలకే ఇచ్చిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. దేశవ్యాప్తంగా కిసాన్ సమ్మాన్ నిధి కింద 21 కోట్ల మంది రైతుల ఖాతాలో రూ.6వేలు జమ చేసిన ఘనత మోదీదన్నారు. విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే 2040 నాటికి భారతదేశం నంబర్‌వన్ దేశంగా మోదీ సంకల్పించారన్నారు. మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధి మోదీతోనే సాధ్యమని ప్రజలు గుర్తించారని, అందుకే ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను, జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రాఘవేందర్‌రావు, రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శిల్పారెడ్డి, ప్రధాన కార్యదర్శి సమత, రాష్ట్ర కార్యదర్శి శ్రీలత, కన్వీనర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళా ప్రాధాన్యం పెరగాలి

చిక్కడపల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): చట్టసభల్లో మహిళా ప్రాధాన్యం పెరగాలని మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భిన్న రంగాలకు చెందిన ప్రముఖ మహిళలు కె.లలిత, ఎస్.శ్రీమణి, టి.శోభారాణిలను సత్కరించారు.

మధుసూదనాచారి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, పాలకమండలి సభ్యులు భమిడి ఉష తదితరులు పాల్గొన్నారు.



పురస్కారగ్రహీతలతో మధుసూదనాచారి



మహిళా దినోత్సవంలో ఉపాసన తదితరులు

అన్నిరంగాల్లో గుర్తింపు అభినందనీయం

రాయదుర్గం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయమని ఉపాసన కామినేని అన్నారు. బుధవారం గచ్చిబౌలిలోని టీ-హబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాసన కామినేని, శిల్పారెడ్డి, టీ-హబ్ సీఈవో ఎంఎస్ఆర్, పూర్వ విద్యార్థుల సహ వ్యవస్థాపకురాలు అదితి ఆర్యకోటక్, హెచ్ఎస్‌బీసీ ఎండ మమతమాదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు ఉమెన్ ఇంపాక్ట్ అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో మహ్మద్ ఫయాజ్, లీనా, ప్రీతం, డాక్టర్ మైషాగ్రే, శాండీ గ్రేవాల్, పలువురు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గచ్చిబౌలి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లో సంస్కృతి పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ మానసిక వైద్యులు చల్లా గీత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించారు. పాఠశాల చైర్మన్ మంగళారపు లక్ష్మి, డైరెక్టర్ భవానీ భార్గవి, ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

నాలాలపై సేఫ్టీ ఆడిట్

(5వ పేజీ తరువాయి)

టెండర్ నోటిఫికేషన్ ప్రకటించింది. ఖైరతాబాద్ జోన్‌లో 250.70 కిలోమీటర్ల వరదనీటి ప్రవాహ వ్యవస్థపై సర్వే చేయనుండగా, ఇందులో 25.68 కి.మీల మేర మేజర్ నాలాలున్నాయి. వర్షాకాలం నేపథ్యంలో నాలాలు, వరద నీటి కాలువల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదవశాత్తు వాటిలో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. పలు ప్రాంతాల్లో చెత్తా చెదారమూ నాలాల్లో వేస్తుండడంతో ప్రవాహ వ్యవస్థకు అవరోధంగా మారి పక్కనున్న కాలనీలు, బస్తీలు నీట మునుగుతున్నాయి. ఈ ఇబ్బందులకు చెక్ పెట్టేలా నాలాలు, వరద నీటి కాలువల సేఫ్టీ ఆడిట్ నిర్వహించనున్నారు. ఎంపికయ్యే ఏజెన్సీ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో నడుచుకుంటూ తిరిగి క్షేత్రస్థాయి పరిస్థితులు పరిశీలించాల్సి ఉంటుంది. రక్షణ చర్యలున్నాయా, ఎక్కడైనా మనుషులు పడిపోయే ప్రమాదముందా, ప్రవాహం ఏ స్థాయిలో ఉంది, నాలాల పక్కన వీధి దీపాలున్నాయా..? ప్రమాదకర ప్రాంతాలను గుర్తిస్తూ, ఏ చర్యలు తీసుకోవాలనేది నివేదికలో సూచించాలి. కిలోమీటర్‌కు రూ.23,400 అప్‌సెట్ ప్రైస్‌గా నిర్ణయించారు. 90 రోజుల్లో నివేదిక అందజేయాలి.

మహాశివరాత్రికి 340 ప్రత్యేక బస్సులు

(5వ పేజీ తరువాయి)

ఈసీఐఎల్, కుషాయిగూడ, కీసర విలేజ్ పాయింట్స్ నుంచి కీసరగుట్టకు నడిపే స్పెషల్ ఆపరేషన్స్ ఇన్‌చార్జిగా కాచిగూడ డీఎం(9959226145), రాజేంద్రనగర్ (9959226147)డీఎంలను నియమించారు. రెజిమెంటల్ బజార్, సికింద్రాబాద్ స్టేషన్ నుంచి కీసరగుట్టకు కంటోన్మెంట్ డిపో మేనేజర్ (9959226143), అమ్ముగూడ, యాప్రాల్, వెంకటాపురం పాయింట్ల నుంచి కీసరగుట్టకు హకీంపేట డీఎం (9959226144), ఉప్పల్ ఎక్స్‌రోడ్ నుంచి కీసరగుట్టకు నడిపే బస్సులకు చంగిచర్ల డీఎం (7893088433) ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తారు.

కీసరగుట్టలో విచారణ కేంద్రం

గ్రేటర్‌తో పాటు పలుప్రాంతాల నుంచి కీసరగుట్టకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ కీసరగుట్టలో విచారణ కేంద్రం ఏర్పాటు చేస్తోంది. మూడు షిఫ్టుల్లో ప్రయాణికులకు బస్సుల వివరాలు తెలిపేందుకు సిబ్బందిని నియమించనుంది. ప్రత్యేక బస్సుల వివరాల కోసం కోఠి (9959226160), రేతిఫైల్ బస్‌స్టేషన్ (9959226154) లలోని కమ్యూనికేషన్ సెంటర్లలో సంప్రదించవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

గాంధీలో ఎంసీహెచ్ భవనం సిద్ధం

(5వ పేజీ తరువాయి)

సమస్యలున్నవారు వస్తుంటారని తెలిపారు. గర్భిణులకు ఇతర సమస్యలు ఉత్పన్నమైతే అత్యవసర వైద్యం సహాయం గాంధీ ప్రధాన భవనాలకు త్వరితగతిన తీసుకెళ్లేలా మాతాశిశు సంరక్షణ భవనానికి అనుసంధానంగా స్కైవాక్ వంతెనలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

బీఆర్ఎస్ నిరసన

(5వ పేజీ తరువాయి)

ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పేద కుటుంబాలను ఇబ్బందులు పెట్టవద్దనే తమ ప్రభుత్వం పదేళ్లలో ఎల్ఆర్ఎస్ జోలికి వెళ్లలేదని తెలిపారు. అధికారం చేపట్టగానే ఇచ్చిన హామీని మరిచి పేదలపై కాంగ్రెస్ ఆర్థిక భారం మోపేందుకు కుట్రలు చేస్తోందన్నారు. అనంతరం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ ఐదుగురు సభ్యులతో కలిసి హెచ్ఎండీఏ కార్యాలయంలోకి వెళ్లి అధికారులకు చల్లని వాటర్‌బాటిళ్లు అందజేసి ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీరుపై నిరసన

కుత్బుల్లాపూర్: ఎల్ఆర్ఎస్ పేరుతో డబ్బు వసూలు చేసి నిరుపేదలను దోచుకోవడమేనా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ విమర్శించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఎల్ఆర్ఎస్‌పై నిరసన తెలిపారు. కాంగ్రెస్ అంటే కష్టాలు.. కష్టాలు అంటేనే కాంగ్రెస్ అనేలా పాలన సాగుతోందన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని ఆరోపించారు. అనంతరం భూ క్రమబద్ధీకరణను ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా చేపట్టాలని కోరుతూ కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ వి.నర్సింహకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన ఆందోళనలో ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

పోలీసుల ఎదుట హాజరైన సినీనటి సౌమ్యజాను

బంజారాహిల్స్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): హోంగార్డుపై దాడి చేసిన సినీనటి సౌమ్యజాను అలియాస్ షేక్ జాన్‌బీ బుధవారం బంజారాహిల్స్ పోలీసుల ఎదుట హాజరైంది. గతనెల 24న బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12లో జాగ్వార్ కారును రాంగ్‌రూట్‌లో నడుపుతోంది. గమనించిన హోంగార్డు గొడుగు విఘ్నేష్ అడ్డుకోగా.. ఆమె అతడిని కొట్టడంతోపాటు సెల్‌ఫోన్ లాక్కొని నేలకేసి కొట్టింది. దుర్భాషలాడుతూ హోంగార్డు వేసుకున్న కోట్‌ను చింపేసింది. విఘ్నేష్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న నటి సౌమ్య హైకోర్టును ఆశ్రయించారు. తనపై పెట్టిన కేసులన్నీ ఏడేళ్లలోపు శిక్ష పడేవే అని, 41 సీఆర్‌పీసీ కింద నోటీసు ఇచ్చి విచారణ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ మేరకు 41 సీఆర్‌పీసీ ఇచ్చి విచారణ చేయాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ నెల 11వ తేదీలోపు విచారణాధికారి ఎదుట హాజరుకావాలని సౌమ్యకు సూచించింది. ఈ నేపథ్యంలో బుధవారం సౌమ్య తన తల్లితోపాటు ఇద్దరు న్యాయవాదులతో కలిసి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. విచారణాధికారి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఆమెకు నోటీసు ఇచ్చి పంపించేశారు

కొవిడ్ ప్రభావంతో ఫార్మసిస్టులకు ప్రాధాన్యం

● ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ/కూకట్‌పల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కొవిడ్ ప్రభావంతో డాక్టర్లు, నర్సులతోపాటు ఫార్మసిస్టులకు కూడా ప్రాధాన్యం పెరిగిందని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఫార్మసీ పితామహుడు ఎంఎల్ స్కరాఫ్ 122వ జయంతిని పురస్కరించుకొని జేఎన్‌టీయూలో ఫార్మా అన్వేషణ్ పేరిట బుధవారం సదస్సు నిర్వహించారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కొవిడ్ పరిణామాల అనంతరం ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాల ఫలితంగా ఇండస్ట్రీలు.. యూనివర్సిటీలతో ఇంటర్‌లింక్‌గా పనిచేయడం ప్రారంభించాయన్నారు.

500 బిలియన్ డాలర్ల బిజినెస్ లక్ష్యంగా..

డీఎఫ్ఈ ఫార్మా ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ గాంధీ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇండియన్ ఫార్మస్యూటికల్ ఇండస్ట్రీ బిజినెస్ ఏడాదికి 50 బిలియన్ డాలర్లుగా ఉందని, 2030 నాటికి 130 బిలియన్ డాలర్లు, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల బిజినెస్‌ను లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పరిశోధన వైపు రావాలనుకుంటున్న ఫార్మసీ విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కోర్సులను కూడా నేర్చుకోవాల్సి ఉందన్నారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అమలుతో ఫార్మసీ ఎడ్యుకేషన్‌కు మరింత మేలు జరగాలని ఆకాంక్షించారు. ఫార్మసీ విభాగాధిపతి శోభారాణి మాట్లాడుతూ.. సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు.. టెక్నలాజికల్ యూనివర్సిటీకి రిజిస్ట్రార్ కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు, ఫార్మా నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ వి.ప్రభాకర్‌రెడ్డి, వేదికపై జేఎన్‌టీయూ వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ తదితరులు

ప్లాట్లు కబ్జా చేసిన వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళకు చెందిన రెండు ప్లాట్లు (వెయ్యి గజాలు) కబ్జాచేసి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడిన వ్యక్తిని మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. 1994లో గుట్టల బేగంపేటలో 500 గజాల చొప్పున ఓ మహిళ రెండు ప్లాట్లు కొనుగోలు చేసింది. ఆ తర్వాత ఆమె అమెరికా వెళ్లగా మాదాపూర్‌కు చెందిన ఎర్రగుళ్ల శ్రీనివాస్ ఆమె ప్లాట్లను కబ్జాచేశాడు. ప్లాట్ల మధ్యలో క్రికెట్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రాజీవ్ క్రికెట్ అకాడమీ అని బోర్డు ఏర్పాటు చేశాడు. ఖాళీ స్థలం చుట్టూ గుడిసెలు నిర్మించడంతోపాటు చెత్త, చెదారం పడేసేలా ఏర్పాట్లు చేశాడు. అమెరికా నుంచి రెండేళ్ల క్రితం తిరిగి నగరానికి వచ్చిన మహిళ ప్లాట్లను ఖాళీచేయాలని కోరగా.. రూ.5 కోట్లు ఇస్తే ఖాళీ చేస్తానంటూ బ్లాక్‌మెయిలింగ్ చేశాడు. పోలీసులకు చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు అతడిని బుధవారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ మాట తప్పింది

● బీఆర్ఎస్ కార్పొరేటర్ల ఆందోళన



ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు

కూకట్‌పల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌పై ప్రజలకు ఇచ్చిన హామీని విస్మరించిందని బీఆర్ఎస్ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, రవీందర్‌రెడ్డి ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ ఫీజును రద్దు చేసి ఉచితంగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు బుధవారం మూసాపేటలో జోనల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా క్రమబద్ధీకరించే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, ఆవుల రవీందర్‌రెడ్డి, సబీహాబేగం, బీఆర్ఎస్ కూకట్‌పల్లి నియోజకవర్గం కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా, నాయకులు తూము శ్రావణ్‌కుమార్, పాతూరి గోపి, రాజేష్ రాయ్, గౌసుద్దీన్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

స్తంభించిన ట్రాఫిక్

కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు మూసాపేట ప్రధానరహదారిపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కార్పొరేటర్లను పోలీసులు అక్కడి నుంచి బలవంతంగా పంపించేయడంతో కార్యకర్తలు కూడా వెళ్లిపోయారు.

అక్బరుద్దీన్‌తో కలిసి టీ తాగుతావా?

● మంత్రి పొన్నంపై గ్రేటర్ నేతల గరం

హైదరాబాద్ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌తో కలిసి టీ తాగుతావా..? అంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కాంగ్రెస్ గ్రేటర్ నేతలు గరం గరమయ్యారు. ఫిరోజ్‌ఖాన్, అజారుద్దీన్ ఆయనతో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. గ్రేటర్ కాంగ్రెస్ నేతల సమావేశం డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి అధ్యక్షతన గాంధీభవన్‌లో బుధవారం జరిగింది. ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి మంత్రి పొన్నం పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గెలుపుదిశగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై నేతలు, కార్యకర్తలతో చర్చించారు. గురువారం నుంచి మూడు రోజులపాటు నగరంలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తుండడంతో ఆయా అంశాలను వివరించారు. సమావేశం అనంతరం రెండు రోజుల క్రితం ఉప్పుగూడలో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి మంత్రి పొన్నం టీ తాగిన అంశం ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. ప్రారంభోత్సవం రోజున అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సీఎం ఫొటో లేకపోవడంపై కాంగ్రెస్ నేతలు అప్పటికే గుర్రుగా ఉన్నారు. ఈ క్రమంలో అక్బరుద్దీన్‌తో కలిసి టీ తాగడాన్ని తప్పుబడుతూ గాంధీభవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మంత్రిపై ఫిరోజ్‌ఖాన్, అజారుద్దీన్ ఆక్షేపణ వ్యక్తం చేసినట్లు తెలిసింది. వివాదం పెద్దదవుతున్న క్రమంలో సీనియర్లు కలగజేసుకుని సర్ది చెప్పారు. సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోట నీలిమ, కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చింది బీఆర్ఎస్సే

మియాపూర్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రజల పాలిట శాపంగా మారిందని, ఎల్ఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చింది బీఆర్ఎస్ అని కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేసిన ప్రాంతాన్ని కార్పొరేటర్లు విజయారెడ్డి, బాబా ఫసియుద్దీన్, కాంగ్రెస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. అనంతరం మహిళా కార్పొరేటర్లు ముగ్గులు వేశారు.

పలు పీఎస్‌లలో ఇన్‌స్పెక్టర్ల బాధ్యతల స్వీకరణ

హైదర్‌నగర్/రాయదుర్గం/సూరారం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.వెంకటేశ్వరరావు, రాయదుర్గం ఇన్‌స్పెక్టర్‌గా వెంకన్న, గచ్చిబౌలి ఎస్‌హెచ్‌వోగా ఎస్. ఆంజనేయులు, సూరారం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా వెంకటేశం బుధవారం బాధ్యతలు చేపట్టారు.

ప్రభుత్వ భూమిని కాపాడిన అధికారులు

గాజులరామారం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కబ్జా అవుతున్న ప్రభుత్వ భూమిని కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు కాపాడారు. గాజులరామారం సర్వేనెంబరు 13లో సుమారు 2 వేల గజాల ప్రభుత్వ భూమిలో పలు పార్టీలకు చెందిన నాయకుల అనుచరులు రూమ్‌లు నిర్మించడంతో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆర్ఐ రజనీకాంత్ బుధవారం ప్రభుత్వ స్థలమని బోర్డు ఏర్పాటు చేయించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఆక్రమణలను తొలగిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

గోపాల్‌నగర్‌లో ఆక్రమణల తొలగింపు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): గోపాల్‌నగర్‌లో ఆక్రమణలను మూసాపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు బుధవారం తొలగించారు. కాలనీలో 40అడుగుల రోడ్డులో అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన మెట్లు, ర్యాంప్‌లు, టిఫిన్ సెంటర్లు, టీ దుకాణాలను తొలగించినట్లు ఏసీపీ మల్లేశ్వరరావు తెలిపారు. కూకట్‌పల్లి జడ్సీ ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగించామన్నారు.

పార్కులో ఓపెన్ జిమ్ ప్రారంభం

వివేకానందనగర్‌కాలనీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌కాలనీలో సీనియర్ సిటిజన్స్ పార్కులో రూ. 20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, నాయకులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్, హిమగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



వీవీనగర్ పార్కులో ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

ఎస్‌సీఎస్‌సీ సేవలు భేష్

హైదరాబాద్ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్(ఎస్‌సీఎస్‌సీ) పనితీరు.. దాంతో కంపెనీలకు ఎలాంటి సౌకర్యాలు అందుతున్నాయనే అంశాలపై గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లో బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. 30 ప్రధాన ఐటీ కంపెనీల సీఈఓలు హాజరయ్యారు. ఎస్‌సీఎస్‌సీ పనితీరును.. పోలీసులకు కంపెనీలకు వారధిగా ఉంటూ సమస్యలను పరిష్కరించడాన్ని ప్రతినిధులు అభినందించారు. ప్రధానంగా ట్రాఫిక్, సైబర్‌క్రైమ్స్, మహిళా భద్రత లాంటి అంశాలలో ఎస్‌సీఎస్‌సీ ఎంతో సహకారం అందిస్తోందన్నారు. ఎస్‌సీఎస్‌సీ పనితీరును సీపీ తెలుసుకున్నారు.

బాచుపల్లి సీతారామ్ విల్లాస్‌లో దొంగల బీభత్సం

● రెండు విల్లాల తాళాలు పగులగొట్టి చోరీ

నిజాంపేట్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లి సీతారామ్ విల్లాస్ కాలనీలో దొంగలు బుధవారం తెల్లవారు జామున బీభత్సం సృష్టించారు. విల్లా నంబర్ 21-బి, 2-బి తాళాలు పగులగొట్టి రెండు తులాల వెండి విగ్రహం, రూ. 8 వేలు, లాకర్‌ను అపహరించారు. బుధవారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చిన యజమానులు తమ ఇళ్లలో చోరీ జరిగిందని గుర్తించి బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకొని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. ముగ్గురు వ్యక్తులు చోరీకి పాల్పడి, ఇంట్లో ఉన్న లాకర్‌ను ఎత్తుకెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



లాకర్ ఎత్తుకెళ్తున్న దొంగలు (సీసీ ఫుటేజీ)

హత్యకేసులో నిందితుడి అరెస్ట్

జీడిమెట్ల, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): హెచ్ఎంటీ నిర్మానుష్య ప్రాంతంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని జీడిమెట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో సీఐ శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. బిహార్ రాష్ట్రానికి చెందిన రమేష్ రామ్(50) కొంతకాలంగా జీమెట్ల రామిరెడ్డినగర్‌లో కుటుంబంతో కలిసి నివసిస్తూ స్థానికంగాగల ఓ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. గతనెల 27వ తేదీ రాత్రి మద్యం మత్తులో ఉన్న రమేష్‌రామ్‌కు ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివపూజన్(26) షాపూర్‌నగర్ చౌరస్తాలో తారసపడ్డాడు. ఇద్దరూ కలిసి మద్యం తాగి రాత్రి 11.50 గంటల సమయంలో హెచ్ఎంటీలో నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లారు. గే అయిన శివపూజన్ తన కోరిక తీర్చమని రమేష్‌రామ్‌ను పట్టుపట్టాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. శివపూజన్ బీరుబాటిల్‌తో రమేష్ తలపై కొట్టి, ఇష్టానుసారంగా కడుపుపై తన్ని బండరాయితో తలపై మోదాడు. తీవ్రంగా గాయపడిన రమేష్‌రామ్ మృతి చెందాడు. కేసు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా మేడ్చల్‌లో ఓ కిరాణా షాపులో పనిచేస్తున్న నిందితుడు శివపూజన్‌ను బుధవారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నిజాంపేట్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. గతనెల 17వ తేదీన బాచుపల్లి రెడ్డీ ల్యాబ్స్ ఎదుట రోడ్డుపై ఓ వ్యక్తిని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసు పి. సుదర్శన్ అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించాడు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి బంధువుల గురించి ఆరా తీస్తున్నారు.